# 'రజకులను వెంటనే ఎస్సీ జాబితాలో చేర్చాలి'

విజయవాడ, నవంబరు 3, ప్రభాతవార్త : రజకులను వెంటనే ఎస్సీ జాబితాలో చేర్చాలంటూ రజక సంఘం నేతలు రజక చైతన్యపోరాట సమితి అన్నవరపు నాగమల్లేశ్వరరావు ఆందోళనకు శ్రీకారం చుట్టారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ నెల 6,7,8 తేదీల్లో



విజయవాడ ధర్నా చౌక్‌లో చేపట్టబోయే రజకుల ఆత్మగౌరవ దీక్షకు సంబందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. శ్రీకాకుళం జిల్లాలో రజక వృత్తి రేట్లు పెంచమన్నందుకు 40 మందిని గ్రామ బహిష్కరణ చేశారని, మరోచోట తలలు పగులగొట్టారని, 18 రాష్ట్రాల్లో రజకులు ఎస్సీలుగా ఉన్నారని, ఏపిలో మాత్రం బిసిలుగా ఉంచారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఎస్సీలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంజనేయస్వామి గుడి డైరెక్టర్ పూలకొండ శ్రీనివాసరావు, నూతక్కి ఏడుకొండలు, కందటి వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్, రేగళ్ల సురేష్, ఎన్‌వివన్ కుమార్, చాగంటి పూర్ణచంద్రరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట నియోజకవర్గ తెదేపాలో మొగ్గతొడిగిన యువనేత బొల్లా రామకృష్ణ

జగ్గయ్యపేట, నవంబర్ 3, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ దూకుడు వ్యవహారం స్వపక్షం, ప్రతిపక్షంలో కూడా ఆసక్తిని రేపుతోంది. యువకుడు, విద్యావంతుడు కావటంతోపాటు



నిరుద్యోగ యువతకు ఉపాధులు, సాంకేతికపరమైన శిక్షణలను నిస్వార్ధంగా ఇప్పిస్తూ, నియోజకవర్గ రాజకీయాల్లో తనకు తానుగా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. నిరుపేదలకు, ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు, అనారోగ్యంతో అల్లాడుతున్న వారికి, పేద విద్యార్థులకు, విపత్తులకు గురైన కుటుంబాలకు వేలాది రూపాయలు వితరణగా అందిస్తూ రామకృష్ణ ఆత్మీయతను పెంచుకుంటున్న తీరు, అనేక మంది యువతకు ఉపాధులను కూడా అందింపజేయటంలో రామకృష్ణ అంకితభావంతో చేస్తున్న కృషి ప్రత్యేక గుర్తింపుకు దారితీసింది. నారా లోకేష్‌కు సన్నిహితంగా మెలుగుతుండే రామకృష్ణ ఈదఫా కొత్త తరం వారికి అసెంబ్లీలో పోటీచేసే అవకాశం కల్పించవచ్చుననే ధోరణితో మూడేండ్లుగా పార్టీలో కొనసాగుతున్న తనపాత్రను ఇటీవలి కాలంలో ఉధృతం చేశారు. తాను చేపడుతున్న సేవా కార్యక్రమాలకు సొంత పార్టీలోని నాయకుల ప్రత్యక్ష భాగస్వామ్యంతో సంబంధం లేకుండానే రామకృష్ణ ఆశావాహకంగా చేస్తున్న పనులు చంద్రబాబు, లోకేష్‌ల దృష్టికి కూడా వెళ్ళినట్లు వినికిడి. ఈనేపథ్యంలో ఈనెల 4వ తేదీన జగ్గయ్యపేటకు బాదుడే బాదుడు కార్యక్రమానికి విచ్చేస్తున్న చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసే దిశలో రామకృష్ణ కూడా నియోజకవర్గస్థాయిలో కృషిచేస్తుండటం గమనార్హం. నియోజకవర్గంలో మెజార్టీ ఓట్లు కలిగివున్న సామాజిక వర్గానికి చెందిన రామకృష్ణ నియోజకవర్గ టిడిపి రాజకీయాల్లో ఏవిధంగా రాణిస్తారనేది వేచిచూడాల్సివుంది మరి !

# ట్రీ.ఫుడ్ షెడ్డర్ మిషన్‌తో రోజుకి 3 నుండి 4 టన్నుల కంపాస్ట్ ఉత్పత్తి

## : మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 3,ప్రభాతవార్త**

నగరంలోని చెట్ల కొమ్మలర్ ఫుడ్ షెడ్డర్ మిషన్‌లోకి పంపడం ద్వారా కంపోస్ట్ (పొడి)గా రావడం వల్ల రోజుకి సుమారు 3 నుండి 4 టన్నుల పొడి నగరంలో ఉత్పత్తి అవుతుందని,దీనిని వర్మి కంపోస్ట్ ప్లాంట్ నందు బెడ్డుగాను,కార్యానాలలో వంట చెరుకుడా వాడచ్చని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్



సిబ్బందికి సూచనలిస్తున్న దృశ్యం

దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. గురువారం నగర పర్యటనలో భాగంగా ఆయన సర్కిల్–3 పరిధిలో ఉన్న 10వ డివిజన్‌లోని వాసవి నగర్‌లో ట్రీ,ఫుడ్ షెడ్డర్ మిషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పార్కుల్లో,కాలనీలలో,మెయిన్‌రోడ్ల పైన విద్యుత్ శాఖ,నగరపాలక ఉద్యానవన శాఖ వారు నరికే చట్లను,చెట్ల కొమ్మలను వెహికల్‌లో వేసి సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్‌కు తరలించడం వలన అవి ఎండిపోయి మండటం వలన ఎక్కువగా పొగ వస్తోందని,దానిని అరికట్టడంలో భాగంగా సుమారు ఒక గంటకు 3 నుండి 4 టన్నుల సామర్థ్యం కల్గిన ట్రీ,ఫుడ్ షెడ్డర్ మిషన్‌ను నగరపాలక సంస్థ కొనుగోలు చేసిందన్నారు. దీని వలన నాలుగు అంగుళాల లోపు లావు గల చెట్ల కొమ్మలను ఫుడ్ షెడ్డర్ మిషన్ లోకి పంపడం ద్వారా కంపోస్ట్(పొడి)గా రావడం వల్ల 3 నుండి 4 లారీల్లో పట్టే కొమ్మలను ఒక చిన్న ట్రాక్టర్‌లో కంపోస్ట్‌గా తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు. ట్రయల్ బేసిస్ మీద ఈ మిషన్‌ను తీసుకోవడం జరిగిందని ఇది విజయవంతం అయినందున ఇంకో మూడు మిషన్లను కొనుగోలు చేయడానికి ఆదేశాలు జారీ చేసామన్నారు. సర్కిల్–3 పరిధిలో 10వ డివిజన్ నందు పంటకాలువ రోడ్డు,న్యూ పోస్టల్ కాలని, హెచ్‌టి లైనులలో ఉన్న సమస్యలను గుర్తించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పారిశుద్ధ నిర్వహణ విధానం,డ్రెయిన్ నందు మురుగునీటి పారుదల తీరును పర్యవేక్షించి శానిటరీ అధికారులకు పలు ఆదేశాలిస్తూ, డ్రెయిన్‌లలో వ్యర్థాలను తొలగించి మురుగునీటి పారుదల సక్రమంగా జరిగే విధంగా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కార్పొరేటర్ దేవినేని అపర్ణ,హెల్త్ ఆఫీసర్ శ్రీదేవి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎంలో మీడియా సెంటర్ ప్రారంభం

**మంగళగిరి, నవంబర్ 3, ప్రభాతవార్త :** ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ 88వ వార్షిక సదస్సుల సందర్భంగా ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను గురువారం ఉదయం గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి ప్రారంభించారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు వివిధ రకాల శాస్త్ర సాంకేతిక రంగ సమీక్షలు, సెమినార్‌లు జరుగనున్న నేపథ్యంలో ఆయా వార్తలను ఎప్పటికప్పుడు డెస్క్‌కు చేరవేసేందుకు వీలుగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మీడియా సెంటర్‌ను ప్రారంభించింది. ఈనెల 6వ తేది వరకు ఇది కొనసాగుతుందని వర్సిటీ కమ్యూనికేషన్ డైరెక్టర్ డాక్టర్ పంకజ్ బల్వేరియా వివరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ మనోజ్ కె.అరోరా,ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ ఆచార్య నారాయణరావు,రిజిస్ట్రార ప్రేమకుమార్ లు పాల్గొన్నారు.



# డివిసి అభయపథకం ద్వారా ఆర్థికసాయం

**పెదకాకాని,నవంబర్3.ప్రభాతవార్త:** నంబూరు గ్రామానికి చెందిన సంగం డైయిరి పాల సొసైటీ అధ్యక్షుడు కొండా శివనాగిరెడ్డి స్వర్గస్తులైనారు. సంగం డైయిరి తరపున డివిసి అభయపథకంద్వారా రూ 1,33,450 చెక్కును శివనాగిరెడ్డి కుటుంబ సభ్యులకు సంగం డైయిరి ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగం డైయిరి అధికారులు,గ్రామ తెలుగుదేశం నాయకులు కూసం బ్రహ్మారెడ్డి,మాకిరెడ్డి జయరామిరెడ్డి,మహ్మద్ మోసిన్ జొన్నల మురళీకృష్ణారెడ్డి,గురుముక్కలశివరామిరెడ్డి,మండల తెలుగుదేశం అధ్యక్షుడు వలివేటిమురళీమరియు గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



విజయవాడ వార్త



# నగరపాలక సంస్థ అకౌంటెంట్ సస్పెండ్

**గుంటూరు నగరపాలక సంస్థ, నవంబర్ 3, ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ అకౌంట్స్ విభాగంలో అవినీతిని గుర్తించామని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు. 20రోజుల క్రితం అంతర్గత విచారణకు ఆదేశం ఇచ్చామని ప్రాథమిక విచారణలో రూ.47,09,599లను అకౌంటెంట్ సిరిల్‌పాల్ అవినీతికి పాల్పడినట్లు నిర్ధారణ చేసినట్లు ఆమె తెలిపారు. అవినీతికి పాల్పడిన అకౌంటెంట్ సిరిల్‌పాల్‌ను విధుల నుండి సస్పెండ్ చేసి, చార్జెస్ ప్రేమ్ చేశామని తెలిపారు. అకౌంట్ విభాగంలో జరిగిన గత ఐదు సంవత్సరాల లావాదేవీలపై కూడా విచారణకు ఆదేశించామని పేర్కొన్నారు. ప్రస్తుత అవినీతిపై సమగ్ర విచారణతోపాటు, సైబర్ క్రైమ్ కోణంలో కూడా విచారణ కోసం అర్బన్ ఎస్పీకి ఫిర్యాదు అందించామన్నారు. గతంలో అకౌంట్స్ వివరాల విచారణకు స్టేట్ ఆడిట్ డైరెక్టర్‌కు లేఖ రాశామని,గతంలోని ఎగ్జామినర్‌కు షోకాజ్ నోటీసు జారీ చేశామన్నారు. విచారణ నివేదిక మేరకు కఠిన చర్యలు చేపడతామన్నారు. నగరపాలక సంస్థలోని ప్రతి విభాగంలో అవినీతిని ఎట్టి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే లేదని కమీషనర్ స్పష్టంచేశారు.

# రాష్ట్రంలో అరాచకపాలన

**బాపట్ల,నవంబర్3,ప్రభాతవార్త:**

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్‌వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మాజి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అరెస్టుకు

-రాజారెడ్డి రాజ్యాంగం అమలు

-అయ్యన్నపాత్రుడు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

- తెదేపా నేత వేగేశన నరేంద్రవర్మ

నిరసనగా గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు,మాజి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్టుకుఎ పార్టీ అద్వర్యంలో నిరసన తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారి వారు చెప్పినట్లు నడుచుకోవడం దారుణమన్నారు. మీ బాబాయి హత్య కేసు విషయంలో వస్తున్న వార్తల నుంచి ప్రజలను పక్కదారి పట్టించడానికి అయ్యన్నపాత్రుడు ను అరెస్ట చేశారా అని ప్రశ్నించారు. బీసిలుఅంటే ఎంతుకు నీకు అంత కక్ష్య అని,మీరు చేస్తున్న తప్పులను ఎత్తిచూపినందుకే అయ్యన్నపాత్రుడు మీద తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారన్నారు. మాజి మంత్రి అనే గౌరవం కూడా లేకుండా అర్ధరాత్రి దైర్జన్యంగా ఇంట్లో చోరబడి అరెస్టు చేయాల్సిన అవసరం ఎముందన్నారు. నిజంగా మీరుపెట్టిన కేసులో నిజం ఉంటే తెల్లవారిన తరువాత చట్ట ప్రకారం అరెస్టు చేయవచ్చుకదా అని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులతో టిడిపి నాయకులను భయపెట్టి రాజకీయ పబ్బ ం గడుపుకోవాలని



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ

చూస్తున్నారన్నారు. కోర్టులు ఎన్ని ముట్టికాయలువేసినా ప్రభుత్వం పోలీసులు వారి తీరు మార్చుకోవడం లేదన్నారు. రబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రభుత్వానికి తొత్తులుగా మారి డ్యూటీచేసిన ఏ అధికారిని కూడా వదిలి పెట్టె ప్రసక్తి లేదన్నారు. అయ్యన్నపాత్రుడు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. అయన అక్రమ అరెస్ట ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన అయ్యన్నపాత్రుడుని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణపార్టీ అద్యక్షులు గొలపల శ్రీనివాసరావు,పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తానికొండ దయాబాబు,పార్లమెంట్ అధికార ప్రతినిది కొల్లూరి వెంకటరావు,కర్లపాలెం గ్రామ పార్టీ అద్యక్షులు షేక్ బాజి,పట్టణ తెలుగు యువత అధ్యక్షులు దారా అశోక్‌తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్‌యును సందర్శించిన డిఆర్‌డిఓ పూర్వ శాస్త్రవేత్త

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు3, ప్రభాతవార్త:** డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ) పూర్వ శాస్త్రవేత్త డా॥పి.రాఘవేంద్రరావు గురువారం వర్సిటీని సందర్శించారు. ఇసిఇ, ఇఇఇ విభాగాల విద్యార్థులకు ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రక్షణ సాంకేతికతల్లోని ప్రతి విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ క్రమంలో వీడియోలు రూపంలో విద్యార్థులకు అర్థమయ్యేలా వ్యక్తీకరించారు. అలాగే క్షిపణి భాగాలు, వాటి పనితీరు, క్షిపణులను ప్రయోగించి లక్ష్యాలను చేదించే విధానాలను



సోదాహరణంగా విపులీకరించారు. ప్రొపెల్షన్ సిస్టమ్, మార్గదర్శక వ్యవస్థలు, ఏరోడైనమిక్ లక్షణాలు, ఖచ్చితమైన మార్గదర్శకత, ఆయుదాల విషయంలో టెర్మినల్ మార్గదర్శకత్వం, వార్‌హెడ్ తదితర టెక్నాలజీ యంత్రాగాల గురించి స్పష్టంగా వివరించారు. లేజర్స్ ద్వారా క్షిపణిని ప్రయోగించి లక్ష్యాలను చేదించే విధానం వంటి అంశాలపై విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం వైస్–చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వీసి ఇసిఇ, ఇఇఇ విభాగాల అభ్యున్నతికి అవసరమైన తోడ్పాటు అందించాలని కోరారు.

# అయ్యన్నపాత్రుడు అరెస్ట్ అమానుషం

**చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు మాజీమంత్రి, టిడిపి రాష్ట్రఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో పట్టణపార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్ ఆధ్వర్యంలో మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్ట్‌నునిరసిస్తూ పట్టణంలో ప్రదర్శన, నరసరావుపేటసెంటర్ వద్దజాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌విగ్రహానికి వినతిపత్రం సమర్పించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి బిసి దాసరి సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ తుపాకుల అప్పారావు, పట్టణమహిళ అధ్యక్ష్యురాలు అద్దంకి అనితాబాయి, పట్టణ బిసిసెల్ అధ్యక్షుడు తన్నీరు పుల్లారావులు మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడిని అర్ధరాత్రి చట్టవిరుద్ధంగా అక్రమ అరెస్ట్ చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తున్న అయ్యన్న కుటుంబంపై మాజీముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సిఐడిని అడ్డం పెట్టుకొని కక్ష్య సాధింపు చర్యను చేపట్టటాన్ని వారు ఖండించారు. టిడిపి నేతలను టార్గెట్‌చేసి అక్రమ కేసులు బనాయించి రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. అదేవిధంగా సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్న తెలుగుయువత, ఐటిడిపి, టిడిపినేతలు, కార్యకర్తలపైనే అక్రమకేసులు పెట్టే పనిలో సిఐడి అధికారులు పనిచేయటం దుర్మార్గపుచర్య అని వారన్నారు. అయ్యన్నపాత్రుడు వారి కుమారులు విజయ్, రాజేష్‌లకు సిఐడి పోలీసుల నుంచి ప్రాణ హానీ ఉందని వారన్నారు. ప్రజలలో పూర్తి వ్యతిరేకత తెచ్చుకున్న వైసిపి మనుగడ సాధించటం కష్టమని తెలుసుకున్న వైసిపి, ప్రతిపక్షాలను, ప్రతిపక్షంలో ఉండే బడుగు, బలహీనవర్గాల నాయకులపై అక్రమకేసులు పెట్టి వారిని ఇబ్బందులకు గురిచేయటం హేయమైన చర్య అని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, టిడిపి కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్సొన్నారు.



అయ్యన్న అరెస్ట్‌కు నిరసనగా అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

# నేడు డయల్ యువర్ పోలీస్ కమీషనర్

## : సిపి క్రాంతి రాణా టాటా

**విజయవాడ క్రైం,నవంబరు 3,ప్రభాతవార్త**

ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ప్రతి శుక్రవారం జరిగే డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యాలయం యథావిధిగా నేడు కూడ జరుగుతుందని సిపి క్రాంతి రాణా టాటా తెలిపారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి సిపి నేరుగా ప్రజలతో మాట్లాడేందుకు డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమాన్ని నేటి ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు 0866-249063 నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను నేరుగా తనకు తెలియచేసుకోవచ్చని ఆయన తెలిపారు

# పరిశోధనల పెంపుకోసమే ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్

**మంగళగిరి, నవంబర్ 3, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా శాస్త్ర సాంకేతిక రంగ పరిశోధనలేను పెంచాలన్న లక్ష్యంతోనే ఇండియిన్ అకాడమీ ఆఫ్ సైన్సెన్ పనిచేస్తున్నట్లు ఆకాడమీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ యూవి వాగ్మారే పేర్కొన్నారు. ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో అకాడమీ 88వ వార్షిక సదసు ్సలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం వర్సిటీ ఆవరణలో



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాగ్మారే మాట్లాడారు. 1934లో సర్ సివి రామన్ అధ్యక్షతన ప్రారంభమైన అకాడమీ వార్షిక సమావేశాలు అప్పటి నుంచి ఇప్పటి వరకు నిరాటంకంగా కొనసాగు తున్నాయన్నారు. దేశీయంగా నూతన పరిశోధనలకు ప్రాణం పోయడం, అందుకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందించి అవసరమైన నిధులను సమకూర్చడం అకాడమీ ఉద్దేశ్యమన్నారు. యువ శాస్త్రవేత్తలకు అవసరమైన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అకాడమీ అందిస్తుందన్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి సత్యనారాయణన్ మాట్లాడుతూ కేవలం ఐదేళ్ళ కిందట ప్రారంభించిన ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి అకాడమీ వార్షిక సదస్సుల వేదిక లభించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో భారీ సైంటిఫిక్ ప్రదర్శనను ఏర్పాటు చేసిన ఇస్రో, కేంద్ర అణు,ఇంధన శాఖల అధికారులకు డాక్టర్ సత్యనారాయణన్ కృతజ్ఞతలు తెలిపారు. మీడియా సమావేశంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ మనోజ్ కె అరోరా, ప్రొ వైస్ చాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు,వార్షిక సదసు ్సల కన్వీనర్ ప్రొఫెసర్ రంజిత్ థాపా,రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్, కమ్యూనికేషన్స్ డైరెక్టర్ డాక్టర్ పంకజ్ లు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

## : ఎమ్మెల్యే సుచరిత

**గుంటూరు రూరల్, నవంబరు 3, ప్రభాతవార్తః**

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందని వైకాపా జిల్లా అధ్యక్షులు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరితఅన్నారు. గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెంలో గురువారం నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.1.67 కోట్లతో జడ్పీ పాఠశాలలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు, జలజీవన్ మిషన్ నిధులు



సుమారు రూ.55 లక్షలతో చేపట్టనున్న సంపు, పైపులైన్ నిర్మాణంకు శంకుస్థాపన జరిగింది. కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సుచరితకు గ్రామ వైకాపా నాయకులు పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం సచివాలయం సిబ్బందితో, గ్రామస్థులతోఆమె మాట్లాడారు. కార్యక్రమంలో రూరల్ మండల జడ్పీటీసీ సభ్యులు తుమ్మల సుబ్బారావు, ఇన్‌ఛార్జి ఎమ్పీడీవో శోభారాణి, గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, గుంటూరు రూరల్ మండల కన్వీనర్ ఆళ్ల రవిదేవరాజు, వైకాపా నాయకులు మెట్టు వెంకటప్పారెడ్డి, ఇంటూరి అంజిరెడ్డి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించాలి

**గుంటూరు రూరల్, నవంబరు 3, ప్రభాతవార్తః**

వ్యవసాయ కళాశాల విద్యార్థులు వ్యవసాయసాగు పద్దతుల్లో మెలకువలు చేర్చుకొని రైతులకు నాణ్యవంతమైన సేవలు అందించాలని ప్రధాన శాస్త్రవేత్త(అపరాలు), ఏవోఆర్ నామినీ ఎంవీ రమణ సూచించారు. గుంటూరు మండలం జొన్నలగడ్డ గ్రామంలో గురువారం వ్యవసాయ కళాశాలలవిద్యార్థులచే రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన జరిగింది. బీఎస్సీ అగ్రికల్చరల్ నాలుగో సంవత్సరం మొదటి సెమిస్టర్ (రావప్)లో భాగంగా



గ్రామీణ వ్యవసాయ పనులఅనుభవం పథకంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాపట్ల వ్యవసాయ కళాశాల, కేబీఆర్ కళాశాల, ఎన్‌బీ కళాశాల విద్యార్థులు 10 గ్రామాల్లో సుమారు 120 రోజులు బసచేసి వివిధ వ్యవసాయ, అనుబంధ పనుల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సుకు డీఏఏటీటీసీ గుంటూరు కో ఆర్డినేటర్ జి.కిషోర్‌బాబు, ఎంపీటీసీ భూలక్ష్మి, గ్రామ ఉపసర్పంచ్ వంగా నవీన్‌రెడ్డి, వార్డు మెంబరు నామాల శ్రీనివాసరావు, పత్తి శాస్త్రవేత్త దయానా, ఏవో శ్రీనివాసరావు, రావెప్ కోఆర్డినేటర్ శ్రీలతావాణి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహితంగా సేవలు అందించాలి

**గుంటూరు క్రైం, నవంబరు 3, ప్రభాతవార్తః** సమాజంలో అందరితో పాటుగా ప్రభుత్వ ఉద్యోగులు అవినీతి అంశాలకు దూరంగా ఉంటూ నిష్పక్షపాతంగా సేవలు అందించాలని అవినీతి నిరోధక శాఖ ఏఎస్పీ జె.వెంకట్రావు సూచించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా గురువారం గుంటూరు నగరంలోని 39,40,41వ వార్డు సచివాలయాల్లో సిబ్బందికి, ప్రజలకు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో డీఎస్పీ ప్రతాప్‌కుమార్, సీఐలు రవిబాబు, నాగరాజు, సురేష్‌బాబు, అంజిబాబు, మన్మధరావు, ఎస్సై శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.







# జనసేన పార్టీలోకి భారీ చేరికలు

**పొన్నూరు, నవంబర్ 3,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సుపరిపాలన అందించే సత్తా ఒక్క జనసేన పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్‌కు మాత్రమే ఉందన్న విషయాన్ని నమ్మిన ప్రజానీకం జనసే పార్టీలోకి భారీగా చేరుతున్నారని చేబ్రోలు మండల అధ్యక్షుడు చందు శ్రీరాములు చెప్పారు. చేబ్రోలు మండల పరిధిలోని శేకూరు గ్రామంలో జనసేన సిద్ధాంతాలకు, ఆశయాలకు లోనయి పార్టీలో చేరడం



జరిగిందన్నారు. పవన్ కళ్యాన్ ముఖ్య మంత్రి అయ్యేవరకు కృషి చేస్తామని కార్యకర్తలు, నాయకులు స్పష్టం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఉప సభాపతి కోన రఘుపతిని కలిసిన బ్రాహ్మణ నాయకులు

**పొన్నూరు, నవంబర్ 3,ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభ మాజీ ఉప సభాపతి, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతిని పలువురు బ్రాహ్మణ మహాసభ నాయకులు కలిశారు. కోన రఘుపతి ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందిన నేపథ్యంలో



బ్రాహ్మణ మహాసభ సభ్యులు కలిసి ఆరోగ్య పరిస్థితుల గురించి వాకబు చేశారు. ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు కోన రఘుపతికి ఇవ్వాలని ఆశీర్వచనం పలికారు. బ్రాహ్మణ జాతి గర్వించదగ్గ నాయకుడు కోన రఘుపతి అని పలువురు బ్రాహ్మణోత్తములు కొనియాడారు. బ్రాహ్మణ మహాసభ పొన్నూరు అధ్యక్షుడు పివిఎస్ఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ కోన రఘుపతి సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఈ ప్రాంత ప్రజానీకికి పూర్తిస్థాయిలో సేవలు అందించాలని, అందుకు భగవంతుడు రఘుపతిని ఆశీర్వదించాలని కోరారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

# అయ్యన్నపాత్రుడు అరెస్టు అప్రజాస్వామికం

**పొన్నూరు, నవంబర్ 3,ప్రభాతవార్త:**

టిడిపి నాయకుడు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అరెస్టు అప్రజాస్వామికమని టిడిపి నాయకులు స్పష్టం చేశారు. అయ్యన్నపాత్రుడు అరెస్టుకు నిరసనగా స్థానిక ఐలాండ్ సెంటర్‌లో ప్రభుత్వ, పోలీసు చర్యలకు నిరసన తెలిపారు. సిఐడి వ్యవస్థలో ఉన్న ఉద్యోగులు పోలీసులా..? దొంగలా..?అర్ధరాత్రులు గోడలెక్కి తలుపులు పగులకొట్టి అరెస్టు చేయవలసిన అంత నేరం అయ్యన్నపాత్రుడు ఏం చేశాడని ప్రశ్నించారు. మాజీ మంత్రిగా చేసిన వ్యక్తిని ఈ విధంగా దౌర్జన్యంగా అక్రమంగా అరెస్టు చేయడం ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం



చేయడమేనన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడంలో వైకాపా ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించేవారిపై తప్పుడు కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని ఇటువంటి చర్యలకు దిగడం ఏ మాత్రం భావ్యం కాదన్నారు. గతంలో కూడా అనేకమంది టిడిపి నాయకులను అరెస్టు చేసి ఇబ్బంది పెట్టిందన్నారు. బీసి నాయకులను టార్గెట్ చేస్తూ అక్రమంగా అరెస్టులు చేస్తుందన్నారు. ఈ అక్రమ అరెస్టులకు బెదరమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బండారు వంశీకృష్ణ, బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, పఠాన్ అహమ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, బాజిసాహెబ్, చలమశెట్టి సీతారామయ్య, ఆకుల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు-పరిశోధనలకు పెద్దపీట

**- విజ్ఞాన్స్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్**

**పొన్నూరు, నవంబర్ 3,ప్రభాతవార్త:** యువతకు అత్యున్నత ఉద్యోగాలు కల్పించడం, వారిని గొప్ప పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా చేయడం, పరిశోధనలకు పెద్ద పీట వేయడం....లాంటి సమున్నత లక్ష్యాలతో తాము ముందుకెళుతున్నామని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ అన్నారు. చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ 2023-24సంవత్సరానికి సంబంధించి బీటెక్, బీఫార్మసీ, బీబీఏ, ఎంసీఏ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఎంఏ ఇంగ్లీషు, పిహెచ్‌డీ అడ్మిషన్ల(వీశాట్2023)నోటిఫికేషన్‌ను గురువారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ తాము బీటెక్‌లో అగ్రికల్చర్, బయోటెక్నాలజీ, బయో ఇన్ఫర్మాటిక్స్,




బయోమెడికల్, కెమికల్, సివిల్, సీఎస్ఈతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, బిజినెస్ సిస్టమ్స్, డేటాసైన్స్, ఈసీఈ, ఈఈఈ, ఫుడ్ టెక్నాలజీ, ఐటీ మెకానికల్, టెక్స్‌టైల్ టెక్నాలజీ, బీఎస్సీ అగ్రికల్చర్, బీఏ(ఎల్ఎల్‌బి), బీబీఏ (ఎల్ఎల్‌బీ), బీఎస్సీ(హానర్స్) అగ్రికల్చర్, బీఫార్మసీ కోర్సులను అందజేస్తున్నామన్నారు. వీశాట్ ప్రవేశ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా 75శాతం వరకు స్కాలర్‌షిప్‌లు పొందే అవకాశం ఉందన్నారు.

**మార్చి 1నుంచి ఏప్రిల్ 30వరకు ప్రవేశ పరీక్ష:**

విజ్ఞాన్స్ యూనివర్సిటీ డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కెవి క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ వీశాట్ దరఖాస్తులు గుంటూరు, విజయవాడ, హైదరాబాదు, విశాఖపట్టణం, ఏలూరు, రాజమండ్రిలోని అన్ని విజ్ఞాన్ సంస్థలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని చెప్పారు. విద్యార్థులు యూనివర్సిటీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. మార్చి 1 నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణాతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు.

**పరిశ్రమలకు అనుగుణమైన సిలబస్:**

తమ యూనివర్సిటీ ఎప్పటికప్పుడు పాఠ్యాంశాలను మారుస్తూ పరిశ్రమ అవసరాలకు తగిన విధంగా సిలబస్‌ను కూర్చుతోందని వీసి నాగభూషణ్ తెలిపారు. పాఠ్యాంశాలన్నింటిని ప్రయోగశాలలకు మరియు ప్రాజెక్టులకు అనుసంధానించడం, పరిశ్రమలకు తీసుకెళ్ళి అవగాహన కల్పిస్తుండడం వల్ల విద్యార్థులకు బోధనను ఎంతో ఆసక్తిగా మార్చగలిగామన్నారు. అనంతరం వీశాట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, డీన్ డాక్టర్ పీఎంవీ రావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎ.గౌరీశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# 6న యునెస్కో క్లబ్ ఆఫ్ గుంటూరు రజతోత్సవాలు

**గుంటూరు కల్చరల్, నవంబర్ 3, ప్రభాతవార్త :** ఈనెల 6వ తేది ఆదివారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం పద్మావతి వేదికపై ఉదయం 10గంటలకు యునెస్కో క్లబ్ అంతర్జాతీయ దినోత్సవంతో పాటు యునెస్కో క్లబ్ ఆఫ్ గుంటూరు రజతోత్సవ వేడుక ఘనంగా నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు మరియు వ్యవస్థాపకులు రామనాథం పరమేశ్వరరావు పేర్కొన్నారు.రాష్ట్ర సమాచార కమిషనర్ బివి రమణ కుమార్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు,టుబాకో బోర్డు ఈడి డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు,కాన్ఫెడరేషన్ ఆఫ్ యునెస్కో క్లబ్స్ అండ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ యోగేష్ కులశ్రేష్టి,రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర వైస్ చైర్మన్ పి.రామచంద్రరాజు,దూరదర్శన్ అడిషనల్ డైరెక్టర్ పి.రత్నాకర్ తదితరులు ముఖ్యఅతిదులుగా పాల్గొంటారని చెప్పారు.ఈ సందర్భంగా విద్య,సాహిత్య,సాంస్కృతిక,కళా,వైజ్ఞానిక,సామాజిక,సేవా రంగాలకు చెందిన 50మందికి పైగా ప్రముఖులను సేవా పురస్కార అవార్డులతో సత్కరిస్తున్నట్లు చెప్పారు.నగరంలోని ప్రముఖులు ప్రజలు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని క్లబ్ అధ్యక్షులు పరమేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# అండర్-19 విద్యార్థుల కబడ్డీ,ఖోఖో సెలక్షన్స్ వాయిదా

**గుంటూరు కల్చరల్, నవంబర్ 3, ప్రభాతవార్త :** వర్షాభావ పరిస్థితుల వలన 4వ తేది శుక్రవారం జరగాల్సిన ఖోఖో సెలక్షన్స్ ఈనెల 16వ తేది ప్రభుత్వ జూనియర్ కళాశాల పిట్టలవానిపాలెంలోను,5వ తేది జరగాల్సిన కబడ్డీ సెలక్షన్స్ 15వ తేది ప్రభుత్వ జూనియర్ కళాశాల చందోలు నందు జరుగుతుందని విద్యార్థులు ఆయా తేదీల్లో సంబంధిత కళాశాలలో ఉదయం 9గంటలకల్లా వారి టెన్త్ మార్కుల మెమోరాండం,ఆధార్‌కార్డుతో హాజరు కావలసిందిగా గుంటూరు డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్ సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# సంక్షేమం అభివృద్ధి వైకాపా ఎజెండా

**కర్లపాలెం,,నవంబర్ 3,ప్రభాతవార్త:** ఇంటింటికి సంక్షేమం ప్రతి ఒక్కరు అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రధాన ఏజెండా అని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రగుపతి అన్నారు. కర్లపాలెం మండలం దుండి వారి పాలెం పంచాయితి లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వ కార యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయితి పరిదిలోని దుండివారిపాలెం,శ్రీరాంనగర్,తిమ్మారెడ్డి పాలెం,గ్రామాల్లో పర్యటించి లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాలవివరాలకు సంబందించిన



గడపకు గడపకు మన ప్రభుత్వంకార్యరక్రమంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న కోనా రఘుపతి

కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కోనా రఘుపతి మాట్లాడుతూ గ్రామంలో మురుగునీటి కాలువలు రైతులు ఎదుర్కోంటున్న డ్రైనేజ్ సమస్యల తమ దృష్టికి వచ్చాయన్నారు. వెంటనే వాటిని మంజూరు చేసి రైతులకుఇబ్బ ంది లేకుండా చూస్తామన్నారు. అదే విధంగా ప్రతి ఇంటికికూడా సంక్షేమ పథకాలను ముఖ్యమ ంత్రి జగన్మోహన్‌రెడ్డి అందజేశారన్నారు. వాటికి సంబందించిన కరపత్రాలను లబ్ధిదారులకుఅందజేశారు.సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్లుగా బావించి ప్రతి ఒక్కరికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమ ంత్రి వైఎస్‌జగన్‌కే దక్కుతుందన్నారు. గ్రామాలో అన్ని మౌళిక వసతులుఏర్పాటుకు సిఎం కృత నిచ్చయంతో ఉన్నారన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉనా ్నయో లేదో అని ఈ గడప గడపకు మనప్రభుత్వం కార యక్రమం ద్వారా ముందుకు తీసుకెళుతూ పరిష్కరిస్తున్నామన్నారు.అనంతరం లబ్దిదారులతో ఆయన ప్రత్యేంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసి వేణుగోపాల్‌రెడ్డి,మండల కన్వీనర్ సీతారామిరెడ్డి,ఎంపిపి యారం వనజ,సర ్పంచ్ గోవిందమ్మ,సర్పంచులు బానుప్రసాద్,ఏడుకొండలు,అంకమ్మ,వైసిపి నాయకులు శివారెడ్డి,పరమానందకుమార్,శివారెడ్డి,చిక్కాల సాగర్,ఎంపిటీసి అక్కల వాణి,సామెల్‌జాన్,మండల పరిషత్ ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి,బెనర్జీ,దుండి సుబ్బారావు,మరకా పెద్దబ్బాయి,ఏడుకొండలు,నాగేశ్వరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం

**-మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబాల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం**

**బాపట్లరూరల్,,నవంబర్3,ప్రభాతవార్త:**

పోలీసు కుటుంబాలలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసుకార్యాలయంలో గురువారం వివిధ కారణాలతో మృతి చెందిన పోలీసు సిబ్బ ంది కుటుంబ సభ్యులకు ఎస్పీ నగదు చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో మృతి చెందిన పోలీసు సిబ్బ ంది కుటుంబ సభ్యులకు కార్పస్ ఫండ్,విడోఫండ్ చెక్‌లను అందించామన్నారు. పోలీసుశాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బ ంది మరణించటం బాధాకర మన్నారు.అటువంటివారి కుటుంబాలకు పోలీసు శాఖ అండగా ఉంటుందన్నారు. మనం అందరం ఒక పోలీసు కుటుంబమని ఏదైనా సమస్య వచ్చినా ,ఏ సహాయం కావాలన్నా తక్షణం స్పందిం చిసహాయంఅందించడానికి ఎల్లవేళలా పోలీసు శాఖ సిద్దంగా ఉంటుందాన్నరు. మరణానంతరం ప్రభుత్వం నుంచి రావల్సిన బినిఫిట్స్ త్వరితగతిన అందేలా



మృతిచెందిన పోలీసుసిబ్బ ంది కుటుంబాలకు నగదు చెక్కులను అందిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

చూస్తామన్నారు.సిబ్బ ంది నిర్వహించిన విధులు,తీసుకున్న చొరవ వెలకట్టలేనిదన్నారు. అనారోగ్యంతో మరణించిన అసిస్టెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ వరప్రసాద్ సతీమణికి రూ.లక్ష రూపాయల కార్పస్ ఫండ్‌ను,రోడ్డు ప్రమాదంలో మరణించిన హెడ్ కానిస్టేబుల అహ్మద్ బాషా సతీమణికి రూ.లక్ష రూపాలయల కార్పస్ ఫండ్ చెక్కును ,తెనాలి ప్రాంతంలోమరణించిన కానిస్టేబుల్ కె.వెంకటేశ్వర్లు సతీమణి రూ. 50వేల రూపాయల విడో ఫండ్ చెక్కులను ఆయన స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ పి.మహేష్,డిపిఓ ఎఓ వై శివప్రసాద్,,బి సెఓన్ సూపర్నిడెంట్ కె.రాధిక,తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

**-ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరువకావాలి**

**నిజాంపట్నం, నవంబరు 3, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరువకావాలని తహశీల్ధార్ ఎం శిరీష అన్నారు. గురువారం మండలంలోని బావాజీపాలెం, కళ్ళిఫలం, సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలు సమస్యలపై సచివాలయాలకు వచ్చే ప్రజలకు ఏ విధమైన



సేవలు అందిస్తున్నామో చెప్పి సమస్యలకు పరిష్కారాలు చూసే బాధ్యత మనదేనన్నారు. కళ్ళిఫలం అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించారు. మద్యాహ్న భోజనం పరిశీలించారు. నాణ్యమైన, శుభ్రమైన, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అరండల్‌పేట హెడ్‌పోస్టాఫీస్‌ను తనిఖీ చేసిన పోస్టల్ ఉన్నతాధికారి

**గుంటూరు విద్య, నవంబర్ 3, ప్రభాతవార్త :**

విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా పోస్టల్ బోర్డు,న్యూ ఢిల్లీ నుంచి మంజుపాండే, దేవిరెడ్డి శ్రీధర్ వెంకట రమణమూర్తి,గుంటూరు సిటి హెడ్ పోస్టాఫీస్‌ను గురువారం సందర్శించారు.ఇందులో భాగంగా పోస్టాఫీస ఖాతాలో జరుగు లావాదేవిలకు సంబంధించి ఎస్ఎంఎస్ అలర్ట్ వచ్చేలా ఖాతాదారులకు సూచించారు. ఎస్ఎంఎస్ అలర్ట్ రాని పక్షంలో ఖాతాదారుల 8331031100



నెంబర్‌కు కాల్ చేసి ఖాతా వివరాలు చెప్పిన ఎస్ఎంఎస్ అలర్స్ వచ్చే విధంగా పోస్టల్ సిబ్బంది తగు చర్యలు తీసుకోగలరని తెలిపారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ ఆఫీస్‌లో ఏడి గా పనిచేస్తున్నర విఎస్ఎల్ నరసింహరావు,బాల సరస్వతి,గుంటూరు పోస్టల్ సూపరింటెండెంట్ వీర రాఘవులు మరియు తదితర పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే చరిత్ర హీనులవుతారు

**- సర్పంచి ఇక్కుర్తి మల్లిఖార్జునరావు**

**పొన్నూరు, నవంబర్ 3,ప్రభాతవార్త:** అభివృద్ధిని అడ్డుకుంటే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని వెల్లలూరు గ్రామ సర్పంచి ఇక్కుర్తి మల్లిఖార్జునరావు అన్నారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామానికి చెందిన సోమరౌతు వీరశేఖరరావు గ్రామాభివృద్ధికి తోడ్పడకపోగా అభివృద్ధిని అడ్డుకునే విధంగా వ్యవహరిస్తున్నారని, ఇది సరైన విధానం కాదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయం మూడుకళ్ళుగా చూసి పాలన అందిస్తున్నారన్నారు. అదే బాటలో తాము కూడా




గ్రామంలో విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేని వీరశేఖరరావు లాంటి వారు మోకాలడ్డడం సరికాదన్నారు. గ్రామంలో రైతుల ప్రయోజనం కోసం గోదాములు నిర్మాణం చేస్తుంటే దాన్ని అడ్డుకొనేందుకు అర్థం పర్థం లేకుండా కాగితాలు పెట్టి గ్రామంలో అలజడి సృష్టిస్తున్నారన్నారు. గ్రామాభివృద్ధిలో ఎలాంటి రాజీ పడబోమన్నారు. పాఠశాలకు సంబంధించిన స్థలంలో గోదాము నిర్మాణం చేస్తున్నామని చెప్పడంలో వాస్తవం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎప్పుడో 2002లో 1050చదరపు గజాల స్థలాన్ని ఆటస్థలానికి కేటాయించేందుకు పంచాయితీ తీర్మానం చేసిన అప్పటి పాలకులు తర్వాత ప్రభుత్వం నుంచి ఎందుకు అనుమతి పొందలేకపోయారో చెప్పాలన్నారు. పంచాయితీలో తీర్మానం చేసి మేము ఏదో గొప్పగా స్థలం కేటాయించామని చెప్పుకొన్నారే కానీ, ఆ తర్వాత ఆ స్థలానికి జిల్లా పరిషత్ నుంచి కానీ, రెవెన్యూ వారి నుంచి ఎలాంటి ఉత్తర్వులు ఎందుకు తేలేదన్నారు. అంటే గ్రామస్తులను ఎవరు మభ్యపెడుతున్నారో తెలుస్తుందన్నారు. పాఠశాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. పాఠశాలకు అవసరమైన ఆట స్థలాన్ని కూడా సమకూర్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో చిత్తశుద్దిగా పనిచేయలేదన్నారు. ఇకనైనా వీరశేఖరరావు మంచిగా ఆలోచన చేసి గ్రామాభివృద్ధికి సహకరించాలని, లేకపోతే అభివృద్ధి నిరోధకుడుగా గ్రామస్తుల మదిలో నిలుస్తారన్నారు. గ్రామ పెద్ద బండి శివరామప్రసాద్(బండిబాబు) మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బాధ్యతలు చేపట్టాక గ్రామంలో కోట్లాది రూపాయల అభివృద్ది జరిగిందన్నారు. సచివాలయ నిర్మాణం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ క్లినిక్, రోడ్లు నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా వెల్లలూరు గ్రామంలో అనేక భవనాల నిర్మాణం, కార్యాలయాల నిర్మాణం చేశామన్నారు. రైతులు పండించిన ఉత్పత్తులను భద్రపరచుకొనేందుకు వీలుగా ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసే విధంగా గ్రామస్తులంతా ఆలోచన చేసి ముందుకు సాగుతుంటే వీరశేఖరరావు అందుకు వ్యతిరేకంగా పనిచేయడం భావ్యం కాదన్నారు. వీరశేఖరరావు ఎన్ని అడ్డంకులు సృష్టించినా గ్రామాభివృద్ధి విషయంలో రాజీపడబోమని స్పష్టం చేశారు. సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు అంబటి రాఘవయ్య, పెరవలి మస్తాన్‌రావు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 9న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ

**- నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి యడ్లపల్లి**

**పొన్నూరు, నవంబర్ 3,ప్రభాతవార్త:** ఈ నెల 9వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించడం జరుగుతుందని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాధ్ చెప్పారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం జరిగిన పట్టణ, మండల బియల్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించాక అన్ని పోలింగ్ స్టేషన్లలో



సందర్శనార్థం ఒక కాపీని ఉంచడం జరుగుతుందన్నారు. ఓటర్లు జాబితాను చూసుకొని అభ్యంతరాలుంటే తెలియజేయవచ్చున్నారు. బియల్వోలు ఓటుకు ఆధార్ అనుసంధానం చేసేందుకు 6బి అప్లికేషన్ త్వరితగతిన సేకరించి ఆన్‌లైన్ చేయాలన్నారు. ఈ నెల 6వ తేదీన అన్ని పోలింగ్ కేంద్రాలలో బిఎల్వోలు ఉండి క్లెయిములను తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో మరణించిన వారి పేర్లను తొలగించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించిన వివరాలను అన్ని రాజకీయ పార్టీలకు ఇవ్వడం జరిగిందన్నారు. వాటిపై ఎలాంటి అభ్యంతరములు రానందున సుమారు 5వేలు పైచిలుకు ఓటర్లను తొలగించడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ పరిధిలో పనిచేసే ఏ స్థాయి అధికారి కూడా సొంత నిర్ణయాలు తీసుకొనే హక్కు లేదన్నారు. నిబంధనలు, నియమావళి ప్రకారమే పనిచేయాల్సి ఉంటుందన్న విషయాన్ని బియల్వోలు గుర్తించాలన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన ఎటువంటి పని అయినా నిర్ణయించిన కాలములో, సూచించిన సమయానికి పూర్తి చేయాలన్నారు.ముసాయిదా జాబితాపై అభ్యంతరాల స్వీకరణకు పరిష్కారానికి డిసెంబరు 26వ తేదీ వరకు గడువు విధించినట్లు చెప్పారు. జనవరి ఐదవ తేదీన ఓటర్ల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో విధుల్లో వున్న ప్రతి ఒక్కరూ చిత్తశుద్దితో పనిచేయాలనా సూచించారు. సమావేశంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, డిప్యూటీ తహశీల్దార్ సివియల్ ఫణికుమార్(ఎన్నికలు), మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ ప్రస ంగించారు.

# సిబ్బంది నిష్పక్షపాతంగా ప్రజలకు సేవలందించాలి

**రేపల్లె, నవంబరు 3, ప్రభాతవార్త ః** సిబ్బంది నిష్పక్షపాతంగా ప్రజలకు సేవలందించాలని ఏమైనా అలసత ్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఓ జె పార్థసారథి అన్నారు. గురువారం మండలంలోని పేటేరుసచి వాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ మద్యాహ్న భోజన పథకంద్వారా విద్యార్థులకు నాణ్యమైన మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. లోపాలు,అక్రమాలు జరిగితే సహించమన్నారు. భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నిజాంపట్నం, నవంబరు 3, ప్రభాతవార్త ః**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ నాగలక్ష్మీ కోరారు. గురువారం గరువుపాలెంలో జరుగుతున్న ఫామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ఆమెపరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యుల సేవలను ఉపయోగించుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రణవి రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలోని చిన్నారులకు పలుసూచలను చేశారు.

# ఉపాధ్యాయుల అక్రమ సిఫార్స్ బదిలీలను ఆపాలి

**నిజాంపట్నం, నవంబరు 3, ప్రభాతవార్త ః** జిల్లాలో జరిగే ఉపాధ్యాయుల అక్రమ బదిలీలను వెంటనే ఆపాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పందరబోయిన వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బదిలీల షెడ్యూలు వెంటనే ప్రకటించి మాన్యువల్ కౌన్సిలింగ్‌ద్వారా బదిలీలు చేపట్టాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు జంపాని శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో సాధించుకున్న కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడుస్తూ సిఫార్స్ బదిలీల వార్తలు ఉపాధ్యాయులను కలవరపరుస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షప్రధానకార్యదర్శులు ఆలపాటి శ్రావణ్‌కుమార్, తాతా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కెవి గోపాల్, మండల శాఖ సబ్ కమిటీ సభ్యులు లింగినేని శ్రీనివాసరావు, పట్టెం వెంకట నాగేశ్వరరావు, మేకల ఏలియా, ఆవుల శ్రీనివాసరావు, గోపాలకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యన్నపాత్రుడు కుటుంబంపై ప్రభుత్వం కక్షసాధింపు ధోరణి జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

### : మాజీ మంత్రి 'ప్రత్తిపాటి'

**చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త:** మాజీమంత్రి, బిసినేత అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడు రాజేష్‌లను సిఐడి పోలీసులు అర్ధరాత్రి ఇంటిగోడ దూకి లోపలికి వెళ్లి అరెస్ట్ చేయటాన్ని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఖండించారు. గురువారం తన నివాసంలో ఎర్పాటుచేసిన విలేకరులసమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని బిసి, ఎస్‌సి,ఎస్‌టి మైనారిటీలపై కక్షకట్టారని, ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తున్న అయ్యన్న కుటుంబంపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యమనేది లేదని, ఇలాంటి నియంతలు ఎందరో కాలగర్భంలో కలసిపోయారని, జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు తరిమికొటే రోజులు దగ్గరపడ్డాయని ప్రత్తిపాటి అన్నారు.



# తెదేపా నేత బాజీపై దాడిచేసిన నిందితులపై హత్యాయత్నం కేసు పెట్టాలి

### : పార్టీ మైనారిటీ సెల్ డిమాండ్

**చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త:** పట్టణంలోని 14వ వార్డుకు చెందిన టిడిపి నాయకుడు బాజీ (ఆర్మి) పై దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని టిడిపి కార్యాలయంలో గురువారం ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిడిపికి చెందిన మైనారిటి నాయకులు డిమండ్‌చేశారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయక దేశానికి సేవచేసిన మాజీ సైనిక ఉద్యోగిపై దాడిచేసిన అరాచక శక్తులపై 307 సెక్షను క్రింద కేసు పెట్టకుండా



బెయిలబుల్‌సెక్షన్ల కేసు నమోదు చేస్తారా అని వారు ప్రశ్నించారు. నియోజకవర్గంలో మంత్రి అనుచరుల అరాచకాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. దీనిపై త్వరలోసమరభేరి మ్రోగిస్తామని వారు తెలిపారు. కేవలం వార్డులో ఉన్న ప్రజాసమస్యలను ప్రశ్నించినందుకుగాను ఈ సంఘటనకు వారు పాల్పడ్డారని వారు తెలిపారు. తీవ్రంగా గాయపడిన బాజీ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస చికిత్స అందించకపోవటంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మంత్రి అదేశాలమేరకే బాజీకి చికిత్స అందించలేదని టిడిపి నాయకులు ఆరోపించారు. ఈ సమావేశంలో రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగ అధికార ప్రతినిధిషేక్ అబ్దుల్ రహమాన్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, టిడిపి ముస్లిం మైనారిటి నాయకులుషేక్ ముల్లా కరిముల్లా, బాజీ తండ్రి షేక్ వలి, అన్నయ్య షేక్ ఖాసీం, చెల్లెలు షేక్ మహబుల్లాలతోపాటు టిడిపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, టిడిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పవన్‌కళ్యాణ్ జోలికొస్తే ఖబడ్దార్ :

### గుంటూరు జిల్లా 'జనసేన' కార్యదర్శి తోట రాజారమేష్

**చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జోలికొస్తే ఖబడ్దార్ అని ఉమ్మడి గుంటూరుజిల్లా ప్రధాన కార్యదర్శి తోట రాజారమేష్ గురువారం హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుచున్న పరిణామాలు, పవన్‌కళ్యాణ్‌పై కొంతమంది రౌడీమూకలు రెక్కీ నిర్వహించటం దుర్మార్గమైన చర్యఅని రాజారమేష్ అన్నారు. జనసే పార్టీకి, పవన్‌కళ్యాణ్‌కు వస్తున్నటువంటి ఆదరణ చూడలేక జనసేన పార్టీ కార్యకర్తలపై, అధినేత పవన్‌కళ్యాణ్‌పై భౌతికదాడులు చేయటానికి తెగబడుతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాజకీయ వ్యవస్థలో ఇటువంటి



చర్యలు సిగ్గుచేటు అని, పవన్‌కళ్యాణ్‌కు ఏదైనా జరిగితేరాష్ట్రం అట్టుడుకి పోతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పట్టణ నాయకులు మునీర్ హసన్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండగడుతూ ప్రజలకోసం పోరాడుతుంటే తట్టుకోలేని కొంతమంది రౌడీలు పవన్‌కళ్యాణ్‌ను ఏదో చేద్దాము అనుకుంటే చూస్తూ ఊరుకోవటానికి జనసైనికులు,వీర మహిళలు సిద్దంగా లేరన్నారు. జనసైనికలు రోడ్లమీదకు వస్తే రాష్ట్రం అగ్నిగుండం అయిపోతుందని హెచ్చరించారు. రెక్కీచేసిన దోషులను తక్షణమే అరెస్ట్‌చేసికఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.

# షేక్ బాజీ హత్యకేసులో నిందితుడు హుస్సేన్‌వలి అరెస్ట్

**చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన షేక్‌బాజీని ఇటీవల తాతపూడి వద్ద పొలాలలో హత్యచేసిన సంఘటనలో నిందితుడు ముల్ల హుస్సేన్‌వలినిగురువారం రూరల్ సిఐ వై అచ్చయ్య అరెస్ట్‌చేశారు. దీనికి సంబందించిన వివరాలను పోలీస్‌స్టేషన్‌లో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ తెలిపారు. పట్టణంలో మేదర బజారుకి చెందిన షేక్ బాజీని, బొప్పూడి గ్రామానికి చెందిన ముళ్ల హుస్సేన్‌వలి అనేఅతను పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి, శారీరక సంబందం



పెట్టుకొని, ఆమె పెళ్లిచేసుకోమని వత్తిడి తేవటంతో ఆమెకు వెరేవాళ్లతో అక్రమ సంబందాలు అంటకట్టి తరచూ గొడవలు పడుతూ ఉండేవాడని తెలిపారు. ఆమెను చంపితే ఏటువంటి గొడవ ఉండదని నిర్ణయించుకొని గతనెల 28వతేది రాత్రి 8 గంటల సమయ ంలో బాజీని తన ద్విచక్రవాహనంపై ఎక్కించుకొని తాతపూడి గ్రామం వద్దపొలాలలోకి తీసుకువెళ్లి కొట్టి చంపి పడవేసి అక్కడనుంచి హుస్సేన్‌వలి పారిపోయాడని తెలిపారు. కాగా హుస్సేన్‌వలిని గురువారం అరెస్ట్‌చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారని సిఐ వై అచ్చయ్య, రూరల్ యస్ఐ రాజేష్ తెలిపారు.

# రైతులకు సబ్సిడీపై శనగవిత్తనాలు పంపిణీ


**నాదెండ్ల, నవంబర్ 3, ప్రభాతవార్త:** మండలంలోని రైతులకు సబ్సిడిపై శనగవిత్తనాలను గురువారం నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, యంపిపి తలతోటి రాణిలు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేశారు. గురువారం కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ముగిసిన అనంతరం ఈ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ జాకీర్ హుస్సేన్, యంపిటిసి సభ్యులు, అన్ని గ్రామల సర్పంచులు, మండలంలోని వివిధ శాఖల అధికారులు, పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య విద్యానిధి ఆధ్వర్యంలో విద్యార్థికి రూ50వేల ఆర్థికసాయం

**చిలకలూరిపేటటౌన్, నవంబర్3, ప్రభాతవార్త:** ఆర్యవైశ్య విద్యానిధి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐఐటి కొట్టాయంలో బిటెక్ చదువుతున్న ప్రత్తి శంకర వెంకట ప్రదీప్ అనే విద్యార్థికి ఆర్యవైశ్య విద్యానిధి శాశ్వత నిధినుంచి



రూ50వేలు ఆర్థిక సహాయాన్ని విద్యానిధిప్రతినిధులు అందచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యానిధి అధ్యక్ష, కార్యదర్శులు జివి రాఘవులు, మాజేటి నరేంద్రబాబు, కన్వీనర్ రాష్ట్ర అవోపా ఉపాధ్యక్షుడు పొట్టి శ్రీరాములు, గట్టా హేమకుమార్, కోట ప్రతాప్, కోట కృష్ణుడు, చిలకల రామలింగేశ్వరరావు, ఆలపాటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# రూ.14 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి

**నరసరావుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :** పట్టణంలోని 1వ వార్డులో రూ.14 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలకు అందించినట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం 1వ వార్డు పరిధిలోని సత్తెనపల్లిరోడ్డు, సాయినగర్, చంద్రబాబునాయుడు కాలనీ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. స్థానికులతో ఆయన మాట్లాడారు. వార్డులోని నివాసితులకు వివిధ పథకాల ద్వారా రూ.11 కోట్ల 35 లక్షలు వారి ఖాతాలలో ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. కులం, పార్టీ



చూడకుండా నేరుగా వారి ఖాతాలలోకి ప్రభుత్వం నగదు అందజేసిందన్నారు. అదే విధంగా 14,15 ఆర్థిక సంఘం నిధులతో రూ.2 కోట్లతో సి.సి.రోడ్లు, ప్రభుత్వ పాఠశాలలు, డ్రైన్లు అభివృద్ధి చేశామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున ఒక వార్డుకు ఇవ్వలేదని గుర్తు చేశారు. వార్డులో 365 మందికి పైగా ఇళ్ళ స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. రూ.3 కోట్లతో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు సాయినగర్‌లో ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి వివరించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మిట్టపల్లి రమేష్, రామిశెట్టి కొండా, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీయస్ మహిళా అధ్యక్షురాలిగా మేరీ

**నరసరావుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :** ఎమ్మార్పీయస్ పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా మేరీ, ఉపాధ్యక్షురాలిగా జి.ఆర్.అన్నమ్మలను నియమించారు. జిల్లా అధ్యక్షులు మీరయ్య గురువారం నియామకపత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా మీరయ్య మాట్లాడుతూ ఎస్.సి.మహిళలకు ఏ సమస్య వచ్చినా తాము అండగా ఉంటామన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎస్.సి.వర్గీకరణపై లేఖను కేంద్రానికి పంపాలన్నారు. తెలుగు రాష్ట్రాలలో వర్గీకరణ జరగకుండా బిజెపి అడ్డుకుంటే ఖచ్చితంగా ఓడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీరయ్యతో పాటు యోహాను, ప్రసాద్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీలో గ్లోబల్ టీచర్ అవార్డును సాధించిన బిబిటి సుందరి

**నరసరావుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణానికి చెందిన బిబిటి సుందరి న్యూఢిల్లీలో గ్లోబల్ టీచర్ -2022 అవార్డును సాధించారు. ఈ నెల 6వతేదీన ఆమె అవార్డును స్వీకరించనున్నారు. 2000 సంవత్సరంలో బిఇడి పూర్తి చేసి ఉపాధ్యాయురాలిగా విధుల్లో చేరారు. కేంద్ర ప్రభుత్వ సిసిఆర్‌టిలో శిక్షణ పొంది ఎంతో మందికి ఆమె శిక్షణ ఇచ్చారు. బొమ్మలతో చిన్నారులకు సులభంగా ఏ విధంగా బోధించాలో ఆమె తెలియజేస్తున్నారు. 2006లో టీచింగ్‌పై రీసెర్చ్ చేశారు. బాలసాహిత్యంలో పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి ఎగ్జిబిషన్‌లోనూ ప్రతిభ చూపారు. బొమ్మలతో భోజన కార్యక్రమ నిర్వహణపై కోల్‌కత్తాలో కోర్సుకు ఎంపికయ్యారు. ఉపాధ్యాయులకు సంస్కృతిక అంశాలు జోడిస్తూ ఆటపాటలతో



శిక్షణను అందించారు. అదే విధంగా నరసరావుపేటతో పాటు గుండ్లపల్లి, చెరుకుపల్లి, బాపట్ల తదితర ప్రాంతాల్లో ఆమె శిక్షణ ఇచ్చారు. కళా ఉత్సవ్, బాల ఉత్సవ్, ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వంటి కార్యక్రమాల్లో న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. కరోనా సమయంలో అనేక కోర్సులు చేసి 200లకు పైగా సర్టిఫికెట్స్ సాధించారు. 2017లో మహారాష్ట్ర ప్రభుత్వ అవార్డును, 2020లో తెలంగాణ ప్రభుత్వ అవార్డును, 2022లో ఏపి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. 108 దేశాల నుండి ఎంపిక చేయబడిన ఉపాధ్యాయులలో బిబిటి సుందరి ఒకరిగా నిలిచి గ్లోబల్ టీచర్ 2022 అవార్డును అందుకోబోతున్నారు.

# విశ్వనాథ్, గోపి, మోర్తిలకు అభినందనలు తెలిపిన మామ సభ్యులు

**నరసరావుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :** వైఎస్సార్ లైఫ్ ఎచ్యూవ్‌మెంట్ అవార్డు పొందిన సినీ దర్శకులు విశ్వనాథ్, నటులు ఆర్.నారాయణమూర్తి, నాయుడు గోపిలకు మామ అసోసియేషన్ సభ్యులు గురువారం అభినందనలు తెలిపారు. స్థానిక కార్యాలయంలో సభ్యులు మస్తాన్‌వలి, ఇందిరాశాస్త్రీ, సాంబశివరావు, ఏ.ఎల్.నారాయణ, సైదా, నారాయణరెడ్డి, ఆదాం తదితరులు మాట్లాడారు. ప్రభుత్వం నుండి అవార్డులు పొందిన వారికి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో వారు మరిన్ని అవార్డులు సాధించాలని వారు ఆకాంక్షించారు. కళాకారులకు సన్మానాలు, సత్కారాలు ప్రేక్షకుల ఆదరాభిమానాలు కొండంత అండ అని మామ అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్

**నరసరావుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :** నలుగురు ద్విచక్ర వాహనాల దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను దిశ పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, అదనపు ఎస్పీ బిందుమాధవ్, డిఎస్పీ సి.హెచ్.విజయబాభాస్కర్‌తో కలిసి



వివరాలను తెలిపారు. బండ్లమోటు పోలీసులు 34 ద్విచక్ర వాహనాలను, ఈపూరు పోలీసులు 8 ద్విచక్ర వాహనాలను రికవరీ చేసినట్లు తెలిపారు. వీటి విలువ రూ.23 లక్షలు ఉంటుందన్నారు. పమిడిపాడు గ్రామానికి చెందిన వెంకట కోటేశ్వరరావు, ముప్పాళ్ళ గ్రామానికి చెందిన విద్యాసాగర్‌లు ఇంటి ముందు పెట్టిన వాహనాలను దొంగిలించారన్నారు. వినుకొండ సి.ఐ.రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఎస్.ఐ.లు బలరాంరెడ్డి, వెంకట్రావులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. విచారణలో గరికపాడు గ్రామానికి చెందిన బొగ్గారపు వెంకటేశ్వర్లు, మాచర్ల టౌన్‌కు చెందిన జి.కోటేశ్వరరావు, నరసరావుపేటకు చెందిన వేముల రవికుమార్ స్వామిలను పక్కా సమాచారంతో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా విజయవాడకు చెందిన యల్లమందాచారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి వాహనాలను తమ అధికారులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు.

# మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు అరెస్ట్‌ను ఖండించిన జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య

**నకరికల్లు, నవంబర్ 3 ప్రభాతవార్త :**

మాజీమంత్రి, బిసి నాయకుడు అయ్యన్నపాత్రుడు అరెస్ట్‌ను టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ ఎంపిపి నాగోతు శౌరయ్య గురువారం ఖండించారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడుతో పాటు ఆయన తనయుడు రాజేష్‌ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో చెప్పకుండా బలవంతంగా అరెస్ట్ చేయడం శోచనీయమన్నారు. అదే విధంగా రాజేష్‌ను అన్యాయంగా అరెస్ట్ చేశారని తెలిపారు. ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నిస్తే, ప్రభుత్వంపై పోరాటం చేస్తే అరెస్ట్‌లు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. పోలీసులు ప్రభుత్వ పెద్దల ఒత్తిడి మేరకే అరెస్ట్ చేశారన్నారు. మాజీమంత్రి అరెస్ట్ అప్రజాస్వామికంగా ఉందన్నారు. అధికారం శాశ్వితం కాదని వైకాపా నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. టిడిపి నాయకులు, వారి కుటుంబాలను వేధిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య హెచ్చరించారు.

# అయ్యన్నపాత్రుడిని వెంటనే విడుదల చేయాలి

**నరసరావుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :**

మాజీమంత్రి అయ్యన్నపాత్రుడిని వెంటనే విడుదల చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కార్యాలయం ఎదుట గుంటూరు రోడ్డులో టిడిపి నాయకులు కొద్దిసేపు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుండి బిసిలపై వేధింపులు పెరిగాయన్నారు. అక్రమంగా మాజీమంత్రి అయ్యన్నపాత్రుడిని అరెస్ట్ చేశారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సక్రమంగా లేదని డాక్టర్ అరవింద్‌బాబు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, కుమ్మెత కోటిరెడ్డి, షరీఫ్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో ఆటవికపాలన అయన్న అక్రమ అరెస్టు తగదు

### -తెదేపా నేతల నిరసన

**వినుకొండ,నవంబర్3,ప్రభాతవార్త:** సీఎం జగన్‌రెడ్డి ఆటవిక పాలన చేస్తూ తెదేపా నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు తెలిపారు. అక్రమ అరెస్టుకు నిరసనగా తెదేపా శ్రేణులు పట్టణంలో ఆందోళన, ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు గురువారం చేపట్టారు. తెదేపా కార్యాలయం నుంచి నల్ల జెండాలతో శివయ్యస్థూపం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. జీ.వీ ఆంజనేయులు మాట్లాడుతూ



అర్ధరాత్రి అక్రమ అరెస్టులతో తెదేపా నేతల్ని జగన్‌రెడ్డి వేధిస్తున్నారన్నారు. సీఐడి పోలీసులు చట్టాన్ని వదిలేసి తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాల్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో వైకాపా అరాచక, ఆటవిక పాలన సాగిస్తుందని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పి.వి సురేష్‌బాబు, షమీం, కరిముల్లా, గన్నమనేని వెంకయ్య, రోడ్డా వీరాంజనేయరెడ్డి, పెమ్మసాని నాగేశ్వరరావు, మీసాల మురళీకృష్ణ, రాపర్ల జగ్గారావు, లగడపాటి శ్రీనివాసరావు, గడిపూడి విశ్వనాథం, గంగినేని బాబు, దాసరి కోటేశ్వరరావు, సోమేపల్లి బ్రహ్మయ్య, బాలగురవయ్య, కర్నాటి వెంకటరెడ్డి, గోరంట్ల హనుమంతరావు, బత్తుల గోవిందరాజులు, వంకాలయపాటి పేరయ్య, యూత్ జానీ, సౌదాగర్ జానీ, ముత్తినేని ఏడుకొండలు, ఆకుమల్ల ఖాసిం, వెంకటేశ్వరరెడ్డి, వీరగంధం ప్రశాంత్, వెంకటసాయి,న్యాయవాదులు రామకోటేశ్వరరావు, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుండెపల్లి, శ్రీనగర్ గ్రామాల్లో 'గడప-గడపకు మన ప్రభుత్వం'

**ఈపూరు,నవంబర్3,ప్రభాతవార్త:** వైకాపా పేదలకు ఉపయోగకరమైన అనేక పధకాలను అమలు చేస్తూ సంక్షేమ రాజ్య పాలన చేస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని అంగలూరు సచివాలయ పరిధిలో గుండెపల్లి, శ్రీనగర్ గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా



గురువారం ఆయన పర్యటించారు. గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి వెళ్లి అమలు చేస్తున్న పథకాలుపై ఆరా తీశారు. సమస్యలు ఉంటే తెలపాలని చెప్పారు. అర్హులైన పేదలకు మంజూరైన ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నదానం

**వినుకొండ,నవంబర్3,ప్రభాతవార్త:** కార్తీక మాసం సందర్భంగా స్థానిక మార్కాపురం రోడ్డు నందు గల సాయి ప్రకాష్ ఎలక్ట్రానిక్స్ షాపు వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రకాష్ గ్రూప్స్ నిర్వాహకులు పెంచల బాబు మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా పేదలకు ప్రతి గురువారం అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు.



గత రెండేళ్ళ నుంచి ప్రతి కార్తీక మాసం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలా పుల్లారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పెన్షనర్ల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

**వినుకొండ,నవంబర్3,ప్రభాతవార్త:** ఆల్ ఇండియా పెన్షనర్ డే పురస్కరించుకొని రాష్ట్ర పెన్షనర్ల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనం వద్ద ఆ సంఘ సభ్యులు నిరసన కార్యక్రమం గురువారం నిర్వహించారు.



సీపీఎస్ రద్దు, హెల్త్ ఇన్సూరెన్స్, అడిషనల్ క్వాంటం పెన్షన్ 65ఏళ్ళకు 20 శాతం, మినిమం పెన్షన్ 12వేలు ఉండాలనే తదితర డిమాండ్లను వ్యక్తం చేస్తూ ప్లేకార్డులతో నిరసన తెలియజేశారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**నూజెండ్ల,నవంబర్3,ప్రభాతవార్త:** వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి వైకాపా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని నూజెండ్ల సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి అన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ పంట నమోదు సాగుదారుల ముసాయిదా జాబితాపై సామాజిక తనిఖీ నిమిత్తం మండలంలోని వి అప్పాపురం గ్రామంలో గ్రామ సభ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ ఛైర్‌పర్సన్ పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఈ క్రాఫ్ లో నమోదైన రైతుల తరపున ప్రభుత్వమే పూర్తిగా భీమా ప్రీమియం చెల్లిస్తుందని తద్వారా వ్యవసాయంపై రైతులకు భరోసా



కల్పిస్తుందన్నారు. రైతు సంక్షేమానికి ఇన్‌పుట్ సబ్సిడి, ఉచిత పంటల భీమా, సున్నా వడ్డీ పంట రుణాలు ప్రభుత్వం అందించి ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ పంట నమోదు సమస్యలు తలెత్తకుండా చర్యలు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రాప్ నమోదు పత్రాలను రైతులకు అందజేశారు. గ్రామ వ్యవసాయ సహాయకులు పి. అశోక్, ఎంపిటిసి సుభాషిణి, గ్రామ వ్యవసాయ సలహా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థులకు అభినందన

**నాదెండ్ల,నవంబర్3,ప్రభాతవార్త:** స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన అండర్ 19 సాఫ్ట్‌బాల్ మరియు బేస్‌బాల్ జిల్లా సెలక్షన్స్‌లో చుండి రంగనాయకులు కళశాలకు చెందిన విద్యార్థులు యు వెంకట నరేంద్ర (జూనియర్ ఇంటర్ సిఇసి), యస్ శివకోటేశ్వరరావు (యంపిసి), కె కిరణ్‌కుమార్ (యంపిసి)లు ఎంపికఅయ్యారు కాగా ఈ విద్యార్థులను గురువారం కళాశాలలో ఎర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు చుండి వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపల్‌మానం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ చైతన్య, వ్యాయామ అధ్యాపకులు నాగేంద్రబాబు, అధ్యాపక బృందం అభినందిచారు.



# దిశాయాప్ పై విద్యార్థినులకు అవగాహన

**చిలకలూరిపేటటౌన్,నవంబర్3,ప్రభాతవార్త:**

పట్టణంలోని పెదనందిపాడు రోడ్డులో ఉన్న సెయింట్ ఛార్లెస్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌లో గురువారం దిశా యప్‌పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని అన్ని సచివాలయాలలో ఉన్న మహిళా పోలీసులు పాల్గొని పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు దిశా యాప్ గురించి, సైబర్ నేరాల గురించి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గోనా న్నరు.



# వ్యాపారులకు టిడిపి వ్యతిరేకం కాదు

**నరసరావుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :** వ్యాపారులకు టిడిపి వ్యతిరేకం కాదని టిడిపి నాయకులు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నాయకులు కడియం కోటి సుబ్బారావు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, సుబ్బారావు తదితరులు మాట్లాడారు. వ్యాపారులపై రాష్ట్రంలో ఎక్కడైనా దాడులు జరిగితే ఆ దాడులను అడ్డుకొని వారికి న్యాయం చేయాలని తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందన్నారు. గురువారం ఉదయం రేషన్ బియ్యాన్ని పట్టుకునే వ్యవహారంలో కులాలను బయటకు తీసుకురావడం తగదన్నారు. పేదల బియ్యాన్ని కాపాడేందుకు, అక్రమ బియ్యాన్ని అడ్డుకునేందుకు డాక్టర్ అరవింద్‌బాబు ధైర్యంగా ముందుకు వచ్చారని తెలిపారు. రోడ్డుపై వెళ్ళే ఆటోను తీసుకెళ్లి మిల్లులో పెట్టారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారపార్టీ నాయకులు తన ఇష్టానుసారంగా చేస్తున్నారని ఓటు బ్యాంక్ రాజకీయాలను మానుకోవాలన్నారు. భవిష్యత్తులోనూ అక్రమ వ్యాపారాలపై తెలుగుదేశం పోరాటం చేస్తుందని, రేషన్ బియ్యం వ్యవహారంలో వాస్తవాలను బయట పెట్టాలని టిడిపి నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



# రేషన్ మాఫియా చేస్తున్న వారిని అరెస్ట్ చేయాలని ఆందోళన

## - విజిలెన్స్ అధికారులకు టిడిపి నాయకుల సమాచారం

**నరసరావుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :** వినుకొండ రోడ్డులో ఉన్న కామధేను ట్రేడర్స్ అనే రైస్ మిల్లులో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఇచ్చిన సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు పెద్ద మొత్తంలో ఉన్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. గురువారం ఉదయం డాక్టర్ అరవింద్‌బాబు నాయకత్వంలో టిడిపి నాయకులు రైస్‌మిల్లులోకి ప్రవేశించి ప్రభుత్వ బియ్యాన్ని గుర్తించారు. అనంతరం ఆందోళనకు దిగారు. స్థానిక రోడ్డుపై బైటాయించి నినాదాలు చేశారు. రేషన్ బియ్యం నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ వేల క్వింటాళ్ళ బియ్యం రీ సైక్లింగ్ జరుగుతుందన్నారు. స్థానిక నియోజకవర్గం నుండి ఇతర ప్రాంతాలకు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని తెలిపారు. కొద్ది రోజులుగా తాము రేషన్ బియ్యాన్ని పట్టుకునేందుకు పక్కా సమాచారంతో రావడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో మద్యం, ఇసుక, రేషన్ బియ్యం వంటివి పెద్ద ఎత్తున పక్కదారి పడుతున్నాయని తెలిపారు. అధికారపార్టీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. జిల్లా కలెక్టర్, విజిలెన్స్ అధికారులు కఠినచర్యలు తీసుకోవాలని, ఇటువంటివి అరికట్టాలని డాక్టర్ అరవింద్‌బాబు కోరారు. ఆందోళన సందర్భంగా రోడ్డుపై బైటాయించిన డాక్టర్ అరవింద్‌బాబును పోలీసులు ట్రాఫిక్ జామ్ కావడంతో అక్కడి నుండి తరలించేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో టిడిపి కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నూతన సూపర్‌మార్కెట్ ప్రారంభం

**మాచర్ల, నవంబరు 3 ప్రభాతవార్త:** సామాన్యులకు అతి తక్కువ ధరకు నిత్యావసర సరుకులు అందుబాటులో ఉండేలా చేస్తున్న ఆర్‌సీఎం సూపర్ మార్కెట్ నిర్వాహకులు జయరాజ్ నాగేశ్వరరావు కృషి అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ రమణబాబు అన్నారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌సీఎం సూపర్‌మార్కెట్‌ను గురువారం కమిషనర్ రమణబాబు ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడంతోపాటు యువతకు ఉపాధి కల్పిస్తున్న ఆర్‌సీఎం సూపర్ మార్కెట్ సేవలు ప్రశంసనీయమన్నారు. అనంతరం రమణబాబును దుశ్శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్లు దిలీప్‌కులకర్ణి, వెంకట్ జాదవ్, గోపి, మంగేష్, ప్రభాకర్, రవిబాబు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# అయ్యన్నపాత్రుడు అరెస్టును ఖండిస్తూ నిరసన ర్యాలీ

**మాచర్ల, నవంబరు 3, ప్రభాతవార్త:** మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు గృహంలోకి పోలీసులు అక్రమంగా గోడదూకి చొరబడడాన్ని నిరసిస్తూ స్థానిక టీడీపీ నేతలు గురువారం పట్టణంలో నిరసన ర్యాలీ జరిపారు. ర్యాలీ జరుగుతుండగానే పోలీసులు వారిని అడ్డుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్నారు. వీరంతా ఆందోళనకు దిగడంతో అదుపులోకి తీసుకున్న టీడీపీ నేతలను పోలీసులు వదిలిపెట్టారు. అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని టీడీపీ నేతలు అన్నారు.



# ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రశ్నిస్తే అరెస్టులా..?

## టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సురేష్‌యాదవ్

**కారంపూడి, నవంబరు 3 ప్రభాతవార్త:** అధికార పార్టీ నేతలు చేస్తున్న అక్రమాలను ప్రశ్నిస్తే టీడీపీ నేతలను అరెస్ట్ చేయడం ఎంతవరకు సబబు అని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ అన్నారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. బీసీ నేతలను లక్ష్యంగా చేసుకొని పోలీసులను అడ్డుపెట్టుకొని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు, అతని కుమారుడు రాజేష్‌లను అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి వారి కుటుంబసభ్యులను వేధించడం మానుకోవాలన్నారు. లేకుంటే పరిణామలు తీవ్రంగా ఉంటాయన్నారు. అర్థరాత్రి సమయంలో గోడలు దూకి ఇంట్లోకి ప్రవేశించి ఎందుకు అరెస్ట్ చేశారో చెప్పకుండా బలవంతంగా దీక్షలో ఉన్న అయ్యన్నపాత్రుడు, రాజేష్‌లను ఈడ్చుకుంటూ వెళ్లడం దారుణమన్నారు. అవినీతిని వెలికితీసి పోరాటం చేస్తున్న అయ్యన్నపాత్రుడ్ని టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. అధికారం శాశ్వతం కాదన్న విషయాన్ని వైసీపీ నేతలు గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, పంగులూరి పుల్లయ్య, చప్పిడి రాము, షేక్ మస్తాన్‌జాని, దొర్నాల బ్రహ్మరెడ్డి, చావా వీరాంజనేయులు, కాల్వ పేరయ్య, తోట నరసింహారావు, బాలునాయక్, పలిశెట్టి రాఘవ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కరిముల్లా జన్మదిన వేడుకలు

**రాజుపాలెం, నవంబర్ 3 ప్రభాతవార్త :** మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు, హీరా డిజిటల్స్ అధినేత షేక్.కరిముల్లా జన్మదిన వేడుకలు స్థానిక ఎవిటిజి కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అచ్యుత శివప్రసాద్, అవ్వారు శ్రీను, కాకుమాను రవి, గుజ్జర్లపూడి సతీష్, తుమ్మల వెంకటేశ్వరరావు, నాయకులు ఆకుల హనుమంతరావు, వల్లెం నరసింహారావు, పెద్దింటి వెంకటేశ్వర్లు, రాజవరపు శివ నాగేశ్వరరావు, తాళ్ళ కళ్యాణ్, చక్కా శ్రీరాములు, మందడపు శివసాయి, జవంగుల సాయి, పట్టణ ముస్లిం పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



# అట్టడుగు వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకే అవగాహన సదస్సు

## అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మంజులత

**కారంపూడి, నవంబరు 3 ప్రభాతవార్త:** అట్టడుగు వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు గురజాల ఒకటవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మంజులత అన్నారు. గురువారం మండల కేంద్రమైన కారంపూడిలోని మానసిక వికలాంగుల పాఠశాలలో చట్టాలపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు వికలాంగులని కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను చంపుకుంటున్నారని, ఇటువంటి కేసులు తమ దృష్టికి వచ్చాయన్నారు. మానసిక వికలాంగుల కోసం వాల్తేరులో శిక్షణాలయం ఉందని, పూర్తిస్థాయిలో వైద్య సేవలందుతాయన్నారు. ప్రభుత్వం మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా చూస్తామన్నారు. ఇప్పటికే వికలాంగులకు పించన్లు కూడా ఇస్తున్నారని, పించన్లు పొందని వారికి పించన్లు అందేలా చూస్తామన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం న్యాయస్థానం ఎప్పుడూ ముందుంటుందన్నారు. గురజాలలో న్యాయ సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారని, సమస్యలుంటే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మానసిక వికలాంగులతో కొద్ది సేపు ముచ్చటించి వారి తల్లిదండ్రులతో సంబాషించారు. ఈ సదస్సులో సీఐ దార్ల జయకుమార్, న్యాయవాది కొంగర హరిసత్యనారయణ, హెచ్‌ఎం యాకసిరి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



# అయ్యన్నపాత్రుడు అరెస్ట్ అమానుషం

## మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శ

**పెదకూరపాడు, నవంబర్ 3 ప్రభాతవార్త :** నేడు ఆంధ్రప్రదేశ్ పరిస్థితి చూస్తుంటే నోరు తెరిస్తే అక్రమ కేసులు, భావ స్వేచ్ఛ లేకుండా చేయడం, ప్రతిపక్షాలను సిఐడిలతో అరెస్ట్ చేయడం అమానుషమని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా పెదకూరపాడు అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం ఇచ్చి రాజ్యాంగాన్ని కాపాడాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగమా లేక జగన్ రాసుకున్న రాజ్యాంగమో అర్థం కాని పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. ప్రతి విషయంలో సిబిసిఐడి అక్రమ అరెస్టలకు పాల్పడుతుందని, జగన్ ఆడిందే ఆట పాడిందే పాటల పోలీస్ వ్యవస్థ పని చేస్తుందన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా పని చేసిన అయ్యన్నపాత్రుడు సీనియర్ నాయకుడిని విచక్షణ రహితంగా నోటీసులు ఇవ్వకుండాడ అర్థరాత్రి అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్, జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి షేక్.ముంతాజ్, మద్దిరాల గంగాధర్, గంగినేని లీలావతి, కృష్ణకుమారి, బెల్లంకొండ రామగోపాలరావు, వడ్లమూడి అప్పారావు, కంచర్ల సుధాకర్, తాళ్ళూరి వీర వసంతరావు, అజుముల్లా, సత్యం తదితరులు పాల్గొన్నారు.




# ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయపడిన వ్యక్తి చికిత్సపొందుతూ మృతి

**పెదకూరపాడు, నవంబర్ 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అబ్బరాజుపాలెం పెదకూరపాడు మధ్య గల ఎస్ మైనర్ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఫల్టి కొట్టిన సంఘటన అక్టోబర్ 27 గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఈ సంఘటనలో పెదకూరపాడుకు చెందిన ముట్లూరు వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి తీవ్ర గాయాలై అమరావతి 108 పైలెట్ సాయంతో పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు జిజిహెచ్‌కి 108 సాయంతో తరలించారు. నవంబర్ 2 ఉదయం వరకు వెంకటేశ్వర్లు జిజిహెచ్‌లో చికిత్స పొంది బుధవారం రాత్రి మృతిచెందారు. మృతదేహాన్ని పోస్టమార్టం అనంతరం పెదకూరపాడు ఆనందపేటకు తరలిస్తున్నట్లు మృతుని బంధువులు తెలిపారు.

# ఎస్.సి., ఎస్.టి.సబ్‌ప్లాన్ కాలపరిమితిని తొలగించాలి

**అచ్చంపేట, నవంబర్ 2 ప్రభాతవార్త :** ఎస్.సి., ఎస్.టి.సబ్‌ప్లాన్ చట్టం 2013 కాలపరిమితిని తొలగించి సమర్ధవంతంగా అమలు చేయాలని దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఉమ్మడి గుంటూరు జిల్లా కన్వీనర్ మల్లెల చిన్నప్ప, మండల కన్వీనర్ సందెపోగు అశోక్‌లు అన్నారు. ఎస్.టి.సోషల్ వెల్ఫేర్ వసతి గృహంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి తోటి వరలక్ష్మికి గురువారం వినతిపత్రం అందజేశారు. సబ్‌ప్లాన్ ప్రణాళిక కేటాయింపు, ఆర్థినవనరుల వినియోగ చట్టం కాలపరిమితి 2013తో ముగుస్తుందన్నారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఖర్చు కాకుండా మిగిలిపోయిన నిధులను మరుసటి సంవత్సరంలో కేటాయించి అదనంగా కలిపి ఖర్చు చేయాలన్నారు. ఈ కమిటీలోని ఎమ్మెల్యే, ఎం.పి., ఎమ్మెల్సీలలో ఒకరిని ఛైర్‌పర్సన్‌గా నియమించి స్థానిక పౌర సంఘాలు, ఎన్జీవోలను భాగస్వాములు చేయాలని, సబ్ ప్లాన్ అమలు కొరకు ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించాలని, సబ్ ప్లాన్ ద్వారా అమలు చేస్తున్న పథకాల రూపకల్పనలో ఆయా వర్గాల ప్రజలు భాగస్వాములు చేయాలని, సబ్‌ప్లాన్ పథకం ద్వారా వివిధ పథకాలు కార్యక్రమాలను గూర్చి ఆయాశాఖల ఎస్సీ, ఎస్టీ ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు.



# ఉద్యోగుల సంక్షేమానికి,బాధ్యతల మార్గదర్శకాలు విడుదల పై హర్షం

## --వినుకొండ రాజారావు

**గుంటూరు విద్య, నవంబర్ 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి,సంక్షేమానికి కృషిచేసేందుకు ప్రభుత్వ సలహాదారులుగా ఉన్న ఎన్.చంద్రశేఖర్‌రెడ్డికి మరో అదనపు బాధ్యతను జిఎడి కార్యదర్శి తాజాగా ఉత్తర్వులు విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు హర్షం వ్యక్తంచేశారు.అయితే ఎన్,చంద్రశేఖర్‌రెడ్డి గతంలో ఏన్జీవో సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎంతో అపార అనుభవం గడించినందున, వారికి ఉద్యోగులు ఎదుర్కొంటున్న,సమస్యలె తెలియనివికాదని ఆయన అన్నారు.సమస్యలను గుర్తించే విధానం పరిష్కరించే విధానంలో అటు ప్రభుత్వానికి ఇటు ఉద్యోగులకు సమన్వయకర్తగా ఉండి సమస్యలు పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తంచేస్తున్నామన్నారు.ఉద్యోగులకు ఆర్థికపరమైన అంశాలు ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలు,నేటికి జమకానీ జిపిఎఫ్‌నగదు,అలాగే ఏపిజీఎల్ఐ,సరెండర్ లీవులు,ఎఫ్‌టిఏలు తదితర పెండింగ్‌లు చాలా ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషిచేయాలని కోరారు.వాటిని ప్రభుత్వానికి సరైన మార్గంలో వివరించి,పరిష్కరించాలని అలాగే ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులైజేషన్ మరియు ఓట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కొరకు చొరవ చూపాలన్నారు.ప్రభుత్వంతో చర్యలకు వెళ్ళేటప్పుడు మిగతా సంఘాలను కూడా ఆహ్వానించాలని కేవలం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో సభ్యత్వం ఉందనే నెపంతో కొన్ని సంఘాలు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాయని కొన్ని సంఘాలు ఉద్యోగుల హక్కులను,బాధ్యతలను గాలికి వదిలేశాయని ఆరోపించారు.జిఎడి నిబంధనలకు విరుద్దంగా ఉన్న సంఘాలను రద్దుచేపించాలన్నారు.ఉద్యోగులకు మేలురకమైన నిర్ణయాలు ఉద్యోగుల సంక్షేమ సలహాదారులు ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి తీసుకుంటారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు ఆశాభావం వ్యక్తంచేస్తూ హర్షం వ్యక్తంచేశారు.

# లోకేష్ సహకారంతో కుట్టుమిషన్లు పంపిణీ

**మంగళగిరి, నవంబర్ 3, ప్రభాతవార్త :**

మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ సహకారంతో "స్త్రీశక్తి" కార్యక్రమంలో భాగంగా కుట్టుమిషన్‌లో శిక్షణ పొందిన నాల్గవ బ్యాచ్‌కు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ సర్టిఫికేట్లు,కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గ మహిళల స్వయం ఉపాధే



లక్ష్యంగా వారి జీవనోపాధి కోసం నారా లోకేష్ సహకారంతో "స్త్రీశక్తి" కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు.60 రోజుల టైలరింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న నాల్గవ బ్యాచ్ మహిళలకు సర్టిఫికేట్లు స్వయం ఉపాది కోసం నారా లోకేష్ సహకారంతో ఉచితంగా టైలరింగ్ మిషన్లు పంపిణీ తెలిపారు.నియోజకవర్గంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి "స్త్రీశక్తి" కార్యక్రమాన్ని నిర వ్వహిస్తున్నారు.మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్ కేంద్రంగా నిపుణుల పర్యవేక్షణలో టైలరింగ్ కోర్సును ఉచితంగా అందిస్తున్నారు.60రోజుల పాటు నాల్గవ బ్యాచ్‌లో 30మంది మహిళలు శిక్షణ పూర్తి చేసుకున్నారు.గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికేట్లు అందజేసి అభినందించారు.వారి స్వయం ఉపాధి కోసం నారా లోకేష్ సహకారంతో ఉచితంగా టైలరింగ్ మెషీన్లు అందజేశారు.కార్యక్రమంలో ఆకుల జయసత్య,తమ్మిశెట్టి జానకీదేవి,మంచికలపూడి వైష్ణవి,ఊట్ల దుర్గామల్లేశ్వరీ,పత్తిరిపల్లి కృష్ణవేణి,దివ్వెల కనకదుర్గ యలమంచిలి పద్మజ,జంగం విజయభారతి,పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి వాస పద్మ, సారమేకల మాధవి,బేబీరాణి,అప్పల శాంతి,తదితరులు పాల్గొన్నారు.

# "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమానికి ప్రజలు నీరాజనం

## --తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర,నవంబరు 3 ప్రభాతవార్త:** గడప గడప కార్యక్రమానికి ప్రజలు నీరాజనం పడుతున్నారని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.గురువారం మండల పరిధిలోని మున్నంగిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తూ గడప గడపకు సంక్షేమాన్ని దరిచేరుస్తున్నట్లు చెప్పారు.గ్రామ సచివాలయ వలంటీరు వ్యవస్థ ద్వారా ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని వివరించారు.పేద ప్రజలను ఆదుకోవటమే లక్ష్యమన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ వేమూరు దీనమ్మ,ఎంపిడిఓ శ్రీనివాసులు,తహశీల్దార్ నాంచారయ్య,వైసీపీ మండల కన్వినర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,ఉప సర్పంచ్ ఆళ్ళ శివనాగిరెడ్డి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,స్థానిక నాయకులు కళ్ళం వెంకటప్పారెడ్డి పాల్గొన్నారు.



# పవన్‌కళ్యాణ్‌పై హత్యాయత్నం ఇంతవరకు విచారణ లేదు

**సత్తెనపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త :** గుంటూరు, కడప నుంచి సుపారీ బ్యాచ్‌లు దిగుతున్నాయని ప్రజలకు అనుమానాలు ఉన్నాయని, పవన్‌కళ్యాణ్ ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అని జనసేన పార్టీ నాయకులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్‌పై వచ్చిన వదంతులపై వైకాపా కాపు నాయకులు స్పందించకపోవడం ఆశ ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. కులాన్ని తాకట్టు పెట్టి వైకాపా నాయకులు, మంత్రులు జగన్‌మోహన్‌రెడ్డి దగ్గర కాపు కాస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు పవన్‌కళ్యాణ్ పై రెక్కిపై డిజిపి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్‌యాదవ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# అదనపు తరగతి గదులకు శంకుస్థాపన

**రాజుపాలెం, నవంబర్ 3 ప్రభాతవార్త :** మండలంలోని అనుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మనబడి నాడు – నేడు ఫేజ్–2 కింద అదనపు తరగతి గదుల నిర్మాణానికి గురువారం శంఖుస్థాపన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతా శ్రీనివాసరెడ్డి, ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి, మండల అభివృద్ధి ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, మండల వైకాపా కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, అంచులవారిపాలెం గ్రామ సర్పంచ్ రామాంజనేయులు తదితరులు పాల్గొని శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అయ్యన్నపాత్రుడు, కుమారుడు రాజేష్ అరెస్ట్ అప్రజాస్వామికం

## : వై.వి.ఆంజనేయులు

**సత్తెనపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త :**

తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత, మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు, కుమారుడు రాజేష్‌లను సిఐడి పోలీసులు అర్ధరాత్రి అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్ష నాయకులు ఎత్తి చూపడం, ప్రభుత్వాలు తమ తప్పులను సరిదిద్దుకోవడం సహజంగా జరగవలసిన కార్యక్రమాలన్నారు. అలా కాకుండా అధికార పార్టీ కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి అప్రజాస్వామిక విధానాలకు స్వస్తి పలికి ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకోవాలని హితవు పలికారు. తక్షణమే అయ్యన్నపాత్రుడు, కుమారుడు రాజేష్‌లను భేషరతుగా విడుదల చేయాలని వై.వి.ఆంజనేయులు డిమాండ్ చేశారు.



# కిడ్నీ సమస్యతో బాధపడుతున్న రోగికి పెన్షన్ అందించిన వాలంటీర్

**రాజుపాలెం, నవంబర్ 3 ప్రభాతవార్త :**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయితీకి చెందిన క్లస్టర్–22 వాలంటీర్ గ్రంధి అశోక్ తిరుపతిలోని అలిపిరి వద్ద గల సిమ్స్ హాస్పటల్ నందు కిడ్నీ పేషెంట్ అయిన వేనిగండ్ల నాగజ్యోతి కిడ్నీ మార్పిడి చేపించుకుంటున్నారు. ఇందులో భాగంగా చికిత్స పొందుతుండగా వాలంటీర్ అశోక్ స్వయంగా అక్కడకు వెళ్ళి రూ.10వేలు పెన్షన్‌ను అందించారు. పెన్షన్‌ను తిరుపతికి వెళ్ళి మరీ అందించిన వాలంటీర్ గ్రంధి అశోక్‌ను పలువురు అభినందించారు

# బిసిలపై కక్ష్యసాధిస్తున్న వైకాపా ప్రభుత్వం

సత్తెనపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త : బిసిలపై జగన్ ప్రభుత్వం కక్ష్య సాధిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడు రాజేష్‌ను అరెస్ట్ చేయడం జగన్‌రెడి బిసిలపై ఆగని ఆరాచకాలకు నిదర్శనమని విమర్శించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ పెద్దలే వై.ఎస్.వివేకానందరెడ్డి హత్యకు కారణం అని జగన్ చెల్లెలు షర్మిల సిబిఐకి వాంగ్మూలం ఇచ్చిన నేపథ్యంలో అతి త్వరలో జగన్ ప్రభుత్వం కు రోజులు దగ్గరపడ్డాయని, మూల్యం చెల్లించే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. జగన్ ప్రభుత్వం ఇంటికి, జగన్ జైలుకి వెళ్లడం ఖాయమని టిడిపి నాయకులు జోస్యం చెప్పారు. అయ్యన్న పాత్రుడు, ఆయన కుమారుడిని వెంటనే విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బత్తుల చంద్రశేఖర్, కౌన్సిలర్ షేక్.జానీబాషా, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కోయ లక్ష్మయ్య, మారెళ్ళ మల్లేశ్వరరావు, సురేపల్లిసీతయ్య, జింకా లోకేశ్వరరావు తదిరతులు పాల్గొన్నారు.



